జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం సెప్టెంబర్ 28, 2026 పేజీలు:08







## కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి దశదినకర్మ

దశదినకర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు



08లో

# నీళ్లు కరెంటు లేక... రైతుల గోస

- రైతు బంధు లేదు రైతు భరోసా లేదు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో 40% పంటల నష్టం వాటిల్లింది
- కృష్ణా బేసిన్లు 248 టీఎంసీల నీళ్లు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదు
- ఆంధ్ర రాష్ట్రానికి 100 టీఎంసీల నీళ్లు తరలిస్తున్న పట్టించుకోని సీఎం
- రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి
- పర్యటనలో భాగంగా కేటీఆర్ డిమాండ్

నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో )

ఉమ్మడి జిల్లా పాలమూరులో సకాలంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు కరెంటు ఇవ్వలేక పోవడంతో మొక్కజొన్న పత్తి పంట నలభై శాతం నష్టం వాటిలిందని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, తండ్రి లక్ష్మారెడ్డి దశదినకర్మలో భాగంగా సింగోటం గ్రామం వ్యవసాయ క్షేత్రంలో లక్ష్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం తిరుగు ప్రయాణంలో నాగర్ కర్నూల్ మండలం దేశి ఇటిక్యాల గ్రామం వద్ద రైతులు కేటీఆర్ వద్దకు వెళ్లి, తమ పంటలకు నష్టం వాటిలిందని పంటల వద్ద సందర్శించి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు, ఎండిపోయిన పంటల వద్దకు వెళ్లి, కేటీఆర్ రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కృష్ణ బేసిన్, 248 టీఎంసీల పుష్కలంగా నీళ్లు నిలువ ఉన్న, కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వని దుస్థితిలో ఉందని ఆయన విమర్శించారు, అయితే రైతులకు నీళ్లు వదిలితే, రైతుబంధు, రైతు భీమా, కరెంట్, పంటలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందని, కావాలని ఉద్దేశపూర్వకంగానే నీళ్లు వదల లేదని కేటీఆర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు, అదే మాదిరిగా వ్యవసాయ శాఖకు సంబంధిత ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో, ఎండిపోయిన పంటల వద్దకు వెళ్లి సర్వే చేసి నష్ట పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆయన సూచించారు. పక్క రాష్ట్రానికి 100 టీఎంసీల నీళ్లు అక్రమంగా తరలిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40% పంటలు ఎండి రైతులు పెట్టిన పెట్టుబడి రాక రైతులు గోస పడుతున్న పట్టించుకున్న పాపాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గోసను పట్టించుకోని రైతులకు ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు








# ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

## అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు కృషికి ఫలితం

## తుమ్మిళ్ల గేట్లు ఎత్తారు.. అలంపూర్ రైతులకు సాగునీరు విడుదల

## తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల

## అలంపూర్ నియోజకవర్గ రైతులకు ఊరట



**ఆలంపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అలాగేరైతులకు సాగునీరు అందించాలని కోరుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి మరియు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తోమాట్లాడి తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగారైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో సాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు చేసిన విజ్ఞప్తి మేరకు ఆదివారం తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గేట్లను ఎత్తి సాగునీటిని విడుదల చేశారు.తుమ్మిళ్ల నుంచి సాగునీరు విడుదల కావడంతో అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని రైతుల్లో హర్షం వ్యక్త చేశారుసాగునీటి లభ్యతతో పంటల సాగుకు ఊతం లభిస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు

## అమ్మ అక్షరమాల పరీక్షలను పరిశీలించిన జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27:**

జోగులాంబ గద్వాల జిల్లా మనోపాడు,ఉండవెల్లి మండలాల్లో ఆదివారం నిర్వహించిన ఉల్లాస్అమ్మ అక్షరమాల పరీక్షలను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి పరిశీలించారు.మనోపాడు మండలంలోని బూడిదపాడు, చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు, మనోపాడు, అమరవాయి గ్రామాలతో పాటు ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామాన్ని సందర్శించారు. మహిళలకు అవసరమైన వసతులు కల్పించి పరీక్షలను ధైర్యంగా రాయాలని సూచించారు.అక్షరాస్యత ద్వారా మహిళలు సంతకాలు చేయడం,బస్సుల పేర్లు చదవడం వంటి నిత్యజీవిత అవసరాల్లో స్వావలంబన సాధించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మనోపాడు సి సి రవి, ఉండవెల్లి సి సి బిచుపల్లి పాల్గొన్నారు.





## చెప్పుల చప్పులకు పాలక చెవులకు వినబడే దాకా నీటి పోరు పాదయాత్ర

### - ఉధృతమైన చైతన్య యాత్ర ఉప్పొంగిన ఉద్యమ జాతర

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27:**

వందలాదిగా తరలి వచ్చిన ఉమ్మడి జిల్లా జనంకిలో మీటర్ల మేర కదులుతున్న గండు చీమల దండు వలే ఆకాశ మేఘాలనంటే శబ్ద తరంగాల పాటలు, నినాదాలు.పార్టీల కతీతంగా డిండి లిఫ్ట్ రద్దు చేసేదాకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,ఉమ్మడి జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల సాధన సమితి ప్రభుత్వం దిగి నీటి సమస్యను పరిష్కరించే వరకు ఆపేదే లేదని దశల వారి ఉద్యమం చేస్తామని హెచ్చరించింది.






# 100 ఎక్కాలు గడగడ చెప్పిన అజయ్‌కు కలెక్టర్ సన్మానం

- ప్రవేట్ స్కూల్ విద్యార్థులు 100 ఎక్కాలు చెప్పలేరు ప్రభుత్వ పాఠశాల ఐదవ తరగతి విద్యార్థి 100 ఎక్కాలు చెప్పడం చాలా ఆశ్చర్యకరం
- ఉపాధ్యాయుని తల్లిదండ్రులను అభినందించిన కలెక్టర్

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27:**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థి అజయ్ 1 నుంచి 100 వరకు ఎక్కాలను వేగంగా,అవలీలగా చెప్పడంతో గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అభినందించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అజయ్‌ను ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ప్రవేట్ స్కూల్ లలో కూడా 100 ఎక్కాలు చెప్పలేరు కానీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఐదవ తరగతి విద్యార్థి 100 ఎక్కాలు తడబడకుండా చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందిస్తే అద్భుత ప్రతిభ కనబరుస్తారని కలెక్టర్ తెలిపారు.విద్యార్థికి అన్న విధాలుగా సహాయ సహకారకాలు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు.



# నీట్‌లో 467 మార్కులు రాష్ట్రస్థాయిలో 2262వ ర్యాంకు

## వైద్య విద్యలో సీటు సాధించిన వీపనగండ్ల విద్యార్థిని అనుశ్రీ

**వీపనగండ్ల, ప్రజా జ్యోతి రిపోర్టర్:**

మండల కేంద్రానికి చెందిన పెబ్బేటి అనుశ్రీ నీట్ పరీక్షలో సత్తా చాటి వైద్య విద్యలో సీటు సాధించింది. నీట్‌లో 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 2262వ ర్యాంకు సాధించిన అనుశ్రీ వనపర్తి జిల్లా వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది.అనుశ్రీ పెబ్బేటి బొజ్జన్న, మహేశ్వరి దంపతుల కుమార్తె పదో తరగతిని వనపర్తిలోని చైతన్య హైస్కూల్‌లో పూర్తి చేసి 9.2 జీపీఏ సాధించింది. అనంతరం బాచుపల్లిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 990 మార్కులు సాధించింది.చదువుపై ఆసక్తి, పట్టుదలతో కృషి చేసిన అనుశ్రీ నీట్‌లో మంచి ర్యాంకు సాధించి వైద్య విద్యలో సీటు పొందడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు అనుశ్రీని అభినందించారు.



# అంధుల దివ్యాంగుల బాలసధన్ ఆశ్రమ పాఠశాలలలో సేవా కార్యక్రమం ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి

**ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 27:**

జోగులాంబ గద్వాల జిల్లాలో ఆదివారం మాల పున్నమి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో ని అంధుల ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. అలంపూర్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి మండల కేంద్రము గ్రామ మాజీ సర్పంచ్ జోగుల రవి చిన్నారుల సమక్షంలో పాఠశాలను నిర్వహిస్తున్న రంగన్న కి పొట్టేలును బహుకరించారు.జోగుల రవి మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం స్నేహితులు,కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకోవడంతో పేదలు,వృద్ధాశ్రమాలు, అంధుల ఆశ్రమ పాఠశాలల్లోని చిన్నారులతో కూడా ఆనందాన్ని పంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.మన ఆనందం కోసం చేసే ఖర్చుల్లో కొంత భాగాన్ని నిరుపేదలు,అవసరమైన వారికి వినియోగిస్తే వారికి నేనున్నాను అనే భరోసా కలుగుతుందని అన్నారు.ఈ నడిగడ్డ ప్రాంతంలో మాల పున్నమి చాలా ఘనంగా నిర్వహించుకుంటారు. చిన్నారులతో కూడా మాల పున్నమి జరుపుకోవాలని ఉద్దేశంతో అంధుల ఆశ్రమ పాఠశాలలోని చిన్నారులందరూ పుష్టిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జోగుల రవి తెలిపారు.ఈ మంచి ఆలోచనను తనకు తెలియజేసిన ప్రత్యేక అధికారి శేషన్నకి తన మిత్రబృందం అంజి, కృష్ణ,రవి,రాంప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు రంగన్న మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కార్యక్రమం చేయాలనే ఆలోచన జోగుల రవికి కలగడం భగవంతుడి ఆశీర్వాదంగా భావిస్తున్నామని అన్నారు.జోగుల రవి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శేషన్న, అంజి,కృష్ణ,రవి, రాంప్రసాద్,అంధుల ఆశ్రమ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# 10వ బెటాలియన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి








**ఇటిక్యాల,ఎర్రవల్లి (ప్రజాజ్యోతి)సెప్టెంబర్ 27:**

జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లిలోని 10వ బెటాలియన్‌లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమాండెంట్ బి. ఆదినారాయణ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి కమాండెంట్ శ్రీ బి.ఆదినారాయణ మాట్లాడుతూ,కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమానికి ఆద్యుడిగా ప్రజాసేవకు అంకితమైన మహోన్నత వ్యక్తి అని సామాజిక న్యాయం తెలంగాణ రాష్ట్ర సాధన ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు.నిరాడంబర జీవనం నిబద్ధత,ధైర్యం ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశ,రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ,నిబద్ధతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.అదేవిధంగా సిబ్బంది ఎలాంటి అక్రమకార్యకలాపాలకు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఆన్‌లైన్ బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన సేవా స్ఫూర్తి, నైతిక విలువలను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు అసిస్టెంట్ కమాండెంట్ పార్థసారథి రెడ్డి రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్లు భార్గవ రెడ్డి, లక్ష్మణ్,రవికుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనార్థం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ప్రారంభం

**ఆలంపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

అలంపూర్ మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అలంపూర్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని రైతులకు సాగునీరు అందేలా అధికారులతో మాట్లాడి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టారు అదేవిధంగాసుంకేసుల బ్యారేజీకి నీటి ప్రవాహం పెరిగి పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరువ కావడంతో, ఈ విషయంపై డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ అధికారులతో చరవాణిలో మాట్లాడి తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం నుంచి నీటి విడుదల ప్రారంభమైంది.దీంతో ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, నీటి విడుదలకు సహకరించిన డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుత రైతులకు ఏ అవసరం వచ్చినా నేను అందుబాటులో ఉంటాను. మీసమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయడమే నా అంతిమ లక్ష్యం" అని తెలిపారు. రైతులు, ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు





# డాక్టర్ మందా సురేఖకు భారత్ విభూషణ్ అవార్డు

## - పాండిచ్చేరి జాతీయ సదస్సులో అవార్డు ప్రధానం

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్.మందా సురేఖ రెడ్డి కి ఇంటర్నేషనల్ యునైటెడ్ నేషన్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో “భారత విభూషణ్ “అవార్డుతో సత్కరించారు. పాండిచ్చేరి సిటీలో ఇంటర్నేషనల్ యునైటెడ్ నేషన్స్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధరంగాలకు చెందిన సాంస్కృతిక,సామాజిక సేవ,జానపద రంగాలలో ప్రావీణ్యత కలిగిన 70 మందికి ఈ అవార్డులుఅందజేసి సన్మానించారు.వివిధ రాష్ట్రాలకు చెందిన యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో ఈ అవార్డుల ప్రధాన ఉత్సవం జరిగింది.నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల ముష్టిపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్. మంద సురేఖ రెడ్డి పలు జాతీయ రాష్ట్ర స్థాయిలలో అవార్డులను దక్కించుకున్నారుచిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో ప్రేరణ తరగతులు బోధించడం,విద్యార్థులకు మోటివేషన్ క్లాసులతో చైతన్యం నింపడం,పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యసంరక్షణ,కాలుష్య నివారణ,దేశ వాళి విత్తనాల ప్రాముఖ్యత,కవి సమ్మేళనాల ద్వారా సమాజంలో విపరీత ధోరణులను కళ్ళకు కట్టినట్లుగా వివరించడం, ఆధ్యాత్మిక ప్రవచనాలతో సమాజాన్ని జాగ్రత్తపరచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవార్డులను పొందిన మందా సురేఖా రెడ్డి పాండిచ్చేరిలో మరో మారు “భారత విభూషణ్“ అవార్డుతో సత్కారం పొందారు.తనకు ఈ అవార్డు అందించిన సంస్థకు,తనను సన్మానించిన పెద్దలకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.



# కారు ఆటో ఢీ!

# ఆటో డ్రైవర్ కు గాయాలు!!

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపం లోని వంశీ కన్వెన్షన్ సమీపంలో ఆదివారం సాయంత్రం ఆటో కారు డి కొన్న సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## - ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి : డీఎంహెచ్ఓ డా.ఏ. శ్రీనివాసులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 27:శ్రీ ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

యువతలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి, వారిని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడమే లక్ష్యంగా ‘నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్’ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మానసిక వైద్య విభాగంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. శశికాంత్, జిల్లా పొగాకు నియంత్రణ అధికారి (డీటీసీఓ) డా. మల్లికార్జున్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై యువతకు అవగాహన కల్పించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. “మాదకద్రవ్యాలకు నో చెప్పండి ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి” అనే నినాదంతో యువత నషా ముక్త్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్య విభాగం వైద్యులు, సిబ్బంది, జిల్లా యువజన అధికారి తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మారెడ్డికి ఘన నివాళి..

# కొప్పునూర్ నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు

## - వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో 60 మందికి పైగా హాజరు..

**చిన్నంబావి, సెప్టెంబర్ 27**

**(ప్రజాజ్యోతి)**



కొల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి తండ్రి, దివంగత నేత బీరం లక్ష్మారెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి కొప్పునూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భారీగా తరలివెళ్లారు.

చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 60 మంది నాయకులు, కార్యకర్తలు సింగోటం గ్రామానికి చేరుకుని దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా సింగోటంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న నాయకులు..అనంతరం బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీరం లక్ష్మారెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన నాయకులు.. హర్షవర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "మంత్రి పదవిని వదిలి.... తెలంగాణ ఉద్యమాన్ని ఎంచుకున్న త్యాగం"

## ఘనంగా జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి

ఆలంపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన పద్మశాలి ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు పులిపాటి వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, యువజన సంఘం అధ్యక్షుడు అక్కల కుమార్, కమిటీ సభ్యులు, పద్మశాలి కులబాంధవుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పట్టణంలోని ఈదమ్మ గుడి సమీపంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం త్యజించి, జీవితాంతం ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఆయన హైదరాబాద్ సంస్థానంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడారు. అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్గా, మంత్రిగా పనిచేశారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. చేనేత కార్మికులు, వెనుకబడిన వర్గాల సమస్యలపై నిరంతరం గళమెత్తారు. పదవి, అధికారం కంటే తెలంగాణ ప్రజల భవిష్యత్తే ముఖ్యమని భావించి తన జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప త్యాగశీలి అని పేర్కొన్నారు.తెలంగాణ కోసం పదవిని వదిలిన నాయకుడిగా, చేనేత వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన నేతగా, ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, యువజన సంఘం సభ్యులు, కమిటీ ప్రతినిధులు, పద్మశాలి కులబాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు దశాబ్దాల తర్వాత ఒక్కటైన బాల్య స్నేహితులు.. గురువులకు ఘన సన్మానం!

- భూత్పూర్ హైస్కూల్ 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.. 44 మంది పూర్వ విద్యార్థుల కలయికతో వెల్లివిరిసిన ఆనందం

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):

నాలుగు దశాబ్దాల క్రితం ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న బాల్య స్నేహితులు మళ్లీ ఒక్కచోట చేరారు. చదువులు పూర్తయి, జీవితంలో వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ.. చిన్ననాటి స్నేహబంధాన్ని మరచిపోకుండా 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంతో సందడి చేశారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని గాండ్ల సంఘం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ సమ్మేళనం గురుశిష్య అనుబంధానికి, బాల్య స్నేహాలకు ప్రతీకగా నిలిచింది. సుమారు 42 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.

### గురువుల బోధనలే జీవితానికి మార్గదర్శకం:

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యార్థి దశలో గురువులు నేర్పిన పాఠాలు, క్రమశిక్షణ, విలువలు తమ జీవితాలపై చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. పాఠశాల విద్య కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా, జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని, క్రమశిక్షణను, మంచి విలువలను నేర్పుతుందని గుర్తుచేసుకున్నారు.వివిధ ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడినా.. పాఠశాల జ్ఞాపకాలు తమ మధ్య స్నేహబంధాన్ని సజీవంగా ఉంచాయని ఆనందం వ్యక్తం చేశారు.

### గురువుల జ్ఞాపకాలతో నవ్వుల సందడి:

పూర్వ ఉపాధ్యాయుడు జయశంకర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో గురువులు అందించిన బోధనలు, క్రమశిక్షణ, విలువలు జీవితాంతం మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడటం ఉపాధ్యాయులకు ఎంతో సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు.మరో పూర్వ ఉపాధ్యాయుడు సుభాష్ మాట్లాడుతూ.. అప్పట్లో లెక్కలు సరిగా చెప్పని విద్యార్థులను సైతం ఇప్పటికీ గుర్తుపెట్టుకున్నామని సరదాగా చెప్పడంతో సభలో నవ్వులు వెల్లివిరిశాయి. తరగతి గది జ్ఞాపకాలు, పాత సంఘటనలను గురువులు, పూర్వ విద్యార్థులు పరస్పరం పంచుకోవడంతో కార్యక్రమం ఆత్మీయంగా సాగింది.



### అనుబంధానికి చిరునామాగా ఆత్మీయ సమ్మేళనం:

విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఎవరికి వారు తమ జీవితాల్లో బిజీ అయినప్పటికీ.. నాలుగు దశాబ్దాల తర్వాత కూడా పాఠశాల, గురువులు, స్నేహితులతో అనుబంధాన్ని కొనసాగిస్తూ సమ్మేళనం నిర్వహించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ కలయిక పాత జ్ఞాపకాలను పునరుద్ధరించడంతో పాటు, భవిష్యత్ తరాలకు గురు శిష్య సంబంధాల విలువను చాటిచెప్పింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె. శ్రీనివాసులు, ప్రభులింగం, శివప్రసాద్, శారద, గొల్ల వీరస్వామి, సత్యనారాయణతో పాటు 1984 బ్యాచ్కు చెందిన మొత్తం 44 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. గురువులు, విద్యార్థులు పరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ తమ అనుభవాలను పంచుకున్నారు.

# సేవా చేసే గుణం గొప్పది

**ఆలంపూర్ సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

వడ్డేపల్లి మండల కేంద్రం ఐన శాంతినగర్ లో సేవా సమితి సభ్యుడు షేక్ అస్లాం షరీఫ్ తన తండ్రి 31 వ వర్ధంతి ని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయం కు వివిధ పోటీ పరీక్ష లకు సిద్ధం అయ్యే అభ్యర్థుల కొరకు సుమారు ముప్పై వేల విలువైన పుస్తకాలు బహుకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం వక్తలు మాట్లాడుతు సేవా గుణం అందరికి ఉండదన అలాంటి గుణం అస్లాం కు ఉండటం అభినందనీయమని హైదరాబాద్ కు వెళ్ళి చదువుకోలేని వారు, ఈ పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని, అస్లాం ను చూసి చాలామంది స్ఫూర్తి గా తీసుకోవాలి అని, తన శక్తి మేర ఏదో రకం గా సమాజం కొరకు పాటు పడుతున్న అస్లాం మన మధ్య లో ఉండటం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంపాలకుడు కరుణాకర్, సహాయకులు రాజకుమార్, శ్రీకాంత్, కౌన్సిలర్ విజయభాస్కర్, కో ఆపషన్ మెంబెర్ మాలిక్ కు అస్లాం ప్రత్యేక బహుమతి, శాలువా తో సన్మానం చేశారు.విలువైన పుస్తకాలు గ్రంథాలయం కు బహుకరించిన దాత అస్లాం కు గ్రంథాలయ సిబ్బంది శాలువా, దండ తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఖాజా, నాగరాజు, రాజు నిరుద్యోగులు పాల్గొన్నారు.



# కోర్టు మెట్లు ఎక్కితేనే ఎస్సీ సర్టిఫికెట్ ఇస్తారా?

## - మా హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు: మాదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగులయ్య

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

రాజ్యాంగం కల్పించిన హక్కులను పొందేందుకు కోర్టుల మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని మాదాసి కురువ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగులయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన మాదాసి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా జారీ చేయాలని, తమ హక్కులను కాలరాస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కమల గార్డెన్‌లో నిర్వహించిన మాదాసి కురువ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 3 వేల మంది మాదాసి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తెలిపారు.

**కుల ధ్రువీకరణ పత్రాల జారీలో వివక్ష ఎందుకు.?**

సాధారణంగా తహసీల్దార్ స్థాయిలోనే కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాల్సి ఉండగా, తమకు మాత్రం ఆర్డీఓ స్థాయిలో సర్టిఫికెట్లు ఎందుకు జారీ చేస్తున్నారని మొగులయ్య ప్రశ్నించారు. కోర్టులను ఆశ్రయిస్తేనే ఎస్సీ సర్టిఫికెట్లు జారీ చేసే పరిస్థితి రావడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో తమకు హక్కులు కల్పించారని, ఎస్సీ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు.

**హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం:**

మాదాసి కురువల హక్కుల పరిరక్షణ కోసం సంఘటితంగా ముందుకు సాగాలని మొగులయ్య పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు మంచి బాటలు వేసేందుకు ఐక్యంగా ఉద్యమించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాదాసి కురువ సంఘం ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



# చిన్నంబావి మండల పరిధిలో ప్రశాంతంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు

- పోలీసుల పర్యవేక్షణలో 17 గ్రామ పంచాయతీల్లో 103 విగ్రహాల నిమజ్జనం పూర్తి

నిమజ్జనాలకు సహకరించిన మండల ప్రజలకు పోలీసుల కృతజ్ఞతలు





**చిన్నంబావి,సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని 17 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన సుమారు 103 వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా ముగిసింది.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి, సంబంధిత గ్రామాలలో తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. సుమారు 20 మంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొని నిరంతరం పర్యవేక్షణ చేపట్టారు. నిమజ్జన ఘాట్ల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు, మండప నిర్వాహకులు అందించిన సహకారం అభినందనీయమని, సహకరించిన చిన్నంబావి మండల గ్రామాల ప్రజలకు మరియు పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్కరికీ ఎస్సై రామన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# వడ్డీ పేరుతో ఘరానా మోసం

- 15 కోట్లతో ఉడాయించిన ఘనుడు
- మహిళలకు 10 రూపాయల వడ్డీతో టోకరా
- సలీం రెండు రోజుల నుంచి కనిపించకపోవడంతో బాధితుల్లో ఆందోళన
- పోలీసులకు ఆశ్రయించిన బాధితులు
- అన్ని కోణాలు దర్యాప్తు నిర్వహిస్తున్న పోలీసులు
- మోసపోయిన బాధితులకు పోలీస్ శాఖ న్యాయం చేయాలి
- కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్
- మోసం చేసిన వ్యక్తి.. అప్ స్టాండింగ్ లో ఉన్నాడు
- పోలీస్ టీం గాలింపు చర్యలు చేపట్టుతున్నారు
- అచ్చంపేట ఎస్సై



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి బ్యూరో)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రం సాయి నగర్ కాలనీకి చెందిన సలీం అనే యువకుడు పది రూపాయల వడ్డీ ఆశ చూపి 15 కోట్ల రూపాయల తో ఉడయించిన సంఘటన నాగర్కర్నూల్ జిల్లాలో కలకలం రేపింది. బాధితులకు పోలీసులు ఆశ్రయించి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కాలనీవాసుల వివరాల మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సాయి నగర్ కాలనీకి చెందిన ఎండి సలీం, తండ్రి బాబు అలియాస్( పంభం బాబు ) కాలనీలో జీవనం కొనసాగిస్తూ, కాలనీ మహిళలకు, అచ్చంపేట కేంద్రంలోని వ్యాపారవేత్తలకు నమ్మబలికి, లక్షకు పదివేల రూపాయలు ఇంట్రెస్ట్ ఇస్తానని నమ్మవలకి రెండు మూడు మాసాలు క్రమం తప్పకుండా ఇంట్రెస్టు ఇస్తూ, సాయి నగర్ కాలనీలో ఆరున్నర కోట్లు కూలి నాలి చేసుకునే మహిళల వద్ద అబద్ధాలు నమ్మబల్ కి ఇంట్రెస్ట్ కు తీసుకోవడం జరిగింది, అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో ఒక్కొక్క వ్యాపారవేత వద్ద, ఐదు లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు దాదాపుగా 60, 70 బాధితుల వద్ద 15 కోట్ల మేరకు వసూలు చేసి ఉడయించిన ఘటన చోటుచేసుకుంది, బాధితులు పోలీస్ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా కాలనీ మహిళలకు పత్తి పంటకు కూలికి తీసుకెళ్లే క్రమంలో కాలనీ మహిళలతో పరిచయాలు ఏర్పాటు చేసుకుని, వారి వద్ద నుండి పది రూపాయల ఇంట్రెస్ట్ ఆశ చూపి సాయి నగర్ కాలనీలో ఏడు కోట్ల రూపాయల మేరకు తీసుకొని మోసం చేయడం జరిగిందని విశ్వసనీయమైన సమాచారం. అదేవిధంగా తమ చుట్టాలతో పాటు పట్టణంలోని ప్రముఖుల వద్ద పెద్ద మొత్తంలో స్వాహా చేసినట్టు పట్టణంలో ఎక్కడ చూసినా అదే చర్చ కొనసాగుతుంది. ఈ క్రమంలో పోలీసులకు ఆశ్రయించి తమకు ఇంటరెస్ట్ రూపంలో ఆశ చూపి పరిచయాలు ఏర్పాటు చేసుకుని, సాయి నగర్ కాలనీకి చెందిన సలీం మోసం చేశారని కాలనీ మహిళలు బోరున విలపించారు.

**మోసపోయిన ఆడపడుచులకు... నిందితుని నీ పట్టుకొని వచ్చి న్యాయం చేయాలి:**

అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీకి చెందిన, కూలీ నాలి చేసుకుని జీవనం కొనసాగిస్తున్న మహిళలతో పాటు నమ్మవలకి సాయి నగర్ కాలనీకి చెందిన ఎండి సలీం కి వడ్డీ రూపంలో ఆరున్నర కోట్లు ఇవ్వడం జరిగిందని, సాయి నగర్ తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి బాలరాజ్ స్పష్టం చేశారు. ఇంతటి ఘరానా మోసం చేసి ఉడయించిన నిందితున్ని పోలీస్ శాఖ ఉన్నత అధికారులు గాలింపు చర్యలు చేపట్టి సలీం కి అదుపులో తీసుకొని వచ్చి మోసపోయిన మహిళలతో పాటు వ్యాపారవేత్తలకు న్యాయం చేయాలని మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ కోరారు. అదేవిధంగా అడ్డగోలుగా ఇంట్రెస్ట్ ఇస్తున్న ఘరానా మోసగాళ్లపై, నిగా పెట్టి ప్రజలకు కాపాడాలని ఈ మేరకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలు పట్టణంలో ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా పట్టణంలో చాలామంది ఇంట్రెస్టకు రూపాయలు ఇస్తూ, ప్రజల ప్రాణాలతో చెలగట మాడుతున్నారని అలాంటివారిని కూడా కట్టడి చేయాలని ఆయన ఈ సందర్భంగా పోలీస్ శాఖ అధికార్లకు కోరారు.

**నిందితుడు అప్ స్టాండింగ్ లో ఉన్నాడు.. పోలీస్ బలగాలు నిందితుని కొరకు గాలిస్తున్నాయి :**

అచ్చంపేట పట్టణ కేంద్రంలో సాయి నగర్ కాలనీకి చెందిన ఆడపడుచులతో పాటు వ్యాపారవేత్తలకు 10 రూపాయలు ఇంట్రెస్ట్ ఏరా చూపి ఘరానా మోసం చేసి, సలీం నిందితుడు అప్ స్టాండింగ్ లో ఉన్నాడని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, నిందితుని కోసం పోలీస్ టీమ్స్ నూతన టెక్నాలజీతో నిందితుని ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అచ్చంపేట ఎస్సై పేర్కొన్నారు. బాధితుల అంచనా మేరకు కోట్ల మీదే డబ్బులు వసూలు చేసి మోసం చేసినట్టు బాధితులు విన్నవిస్తున్నారని.. నిందితుడు అదుపులోకి వస్తే తప్ప బాధితులు ఎన్ని కోట్లు మోసపోయారని తెలుస్తుందని ఎస్సై వివరించారు. పూర్తి వివరాలను తర్వాత వెల్లడిస్తామన్నారు

మొదటిపేజీ తరువాయి

## కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి దశదినకర్మ

## దశదినకర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు

**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 27:**

సింగోటం లక్ష్మారెడ్డిగా సుపరిచితులైన బీరం లక్ష్మారెడ్డి ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆయన దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.లక్ష్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించి,తన సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,వి.శ్రీనివాస్ గౌడ్,సి.లక్ష్మా రెడ్డి,ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి,విజయుడు,గద్వానియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు,ఎమ్మెల్సీనవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

